# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people




## పొంగులేటిని కలిసిన ఈవీ

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం హనుమకొండకు విచ్చేసిన పొంగులెటి శ్రీనివాస్ రెడ్డిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


బుధవారం 3, జూన్ 2026 | సంపుటి :03 | సంచిక :114 | పేజీలు :05 | వెల ₹5




# ఇసుక రవాణాకు కొత్త రూల్స్

### నిబంధనలు, ధరలు ఖరారు చేసిన అధికారులు

అక్షరదర్బార్, చిట్యాల: ఇకనుండి ఇసుకను ఇష్టమైన రీతిలో తరలిస్తే కుదరదు ఇసుకను తరలించాలి అంటే కొత్త రూల్స్ పాటించాల్సిందే. కొత్త రూల్స్ పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు. చిట్యాల మండల పరిధిలోని ఇసుక క్వారీల నుండి ఇసుక రవాణా చేసే వాహనదారులకు జిల్లా యంత్రాంగం కీలక ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ వసంత్ రావు, ఎంపీడీఓ జయశ్రీ, ఏఎంవీఐ తహిమ సుల్తానా, ఎస్సై పోచంపల్లి సతీష్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి కొత్త నిబంధనలను ప్రకటించారు.

05

# చల్లా వర్సెస్ పోచంపల్లి

- ఆవిర్భావ వేడుకల్లో 'గులాబీ' కుంపటి
- మున్సిపల్ చైర్మన్ పోటీదారుల గైర్హాజరు
- పరకాల బీఆర్ఎస్‌లో రగులుతున్న వర్గపోరు

03







# అవతరణ సంబురం

- తెలంగాణ అమరవీరులకు నివాళులు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ప్రభుత్వ విప్ లు
- ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేత
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఆరు జిల్లాల్లో మంత్రులు, ప్రభుత్వ విప్ లు ముఖ్య అతిథులుగా పాలొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ఉతమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు మంత్రులు, విప్ లు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెకర్లు, ఇతర అధికారులతో కలిసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు.

– అక్షరదర్బార్, హనుమకొండ






## అమరుల త్యాగాల పునాదులపైనే 'తెలంగాణ'

- బీజేపీ పట్టణ కార్యాలయం వద్ద ఘనంగా ఆవిర్భావ సంబరాలు

అక్షరదర్బార్, పరకాల (జూన్ 2): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో బీజేపీ మొదటి నుంచీ కీలక పాత్ర పోషించి మద్దతుగా నిలిచిందన్నారు. ఉద్యమంలో విద్యార్థులు, యువత, ప్రజాసంఘాల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వరాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతిలాల్, కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు దగ్గు విజేందర్ రావు, ఎర్ర రామన్న, మార్త రాజభద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం పాల్గొన్నారు.




## సబ్బండ వర్గాల సుదీర్ఘ పోరాట ఫలితమే 'స్వరాష్ట్రం'

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, అక్షర దర్బార్ (జూన్ 2): సబ్బండ వర్గాల అవిశ్రాంత పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొనియాడారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల అమోఘమైన త్యాగాలు, ప్రజల ఆకాంక్షల వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని పేర్కొంటూ వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ గంధం నరేందర్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబీ వంశీ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, సంధ్య సాంబయ్య, పొన్నాల మనీషా, చీకటి స్వరూప ఓదేలు, కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత, మాదాసి రవి, ఎలకంటి విజయ్ కుమార్, తుమ్మలపల్లి సందీప్ పాల్గొన్నారు.

# అర్హతే కొలమానం

- -ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో రాజకీయం లేదు
- -రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి
- -లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడాలన్న నా కల నేడు నెరవేరింది.. ఎమ్మెల్యే నాయిని
- -శాయంపేటలో 608 ఇందిరమ్మ రెండు పడకల ఇళ్ల పంపిణీ.. లక్కీ డ్రా ద్వారా కేటాయింపు



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా మొత్తం 608 రెండు పడకల ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాయంపేటలోని ఇళ్ల సముదాయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి, నిర్మాణాల నాణ్యతను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభలో పంపిణీ కార్యక్రమం కొనసాగింది.

**పేదలకు గౌరవప్రదమైన జీవనమే ప్రభుత్వ లక్ష్యం**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నాం. రహదారులు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, గృహ నిర్మాణ రంగాల్లో భారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని మంత్రి పొంగులేటి అన్నారు.

**- సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి లేదు**

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇల్లు కోసం ఆశగా ఎదురు చూసిన కుటుంబాల కళ్లలో ఆనందం చూడాలన్న తన కోరిక నేడు నెరవేరిందని భావోద్వేగానికి లోనయ్యారు. నిరాశ్రయ కుటుంబాలకు సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి ఇంకొకటి లేదన్నారు. భద్రకాళి మడ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఇళ్ల పట్టాలతో పాటు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. వరద బాధితులైన పోతన నగర్ భూ నిర్వాసితులకు కూడా పరిహారంగా ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 23 వేల మంది గృహరహితులు ఉండగా, అందుబాటులో ఉన్న పరిమిత ఇళ్లను అధికారులు క్షేత్రస్థాయి సర్వే ద్వారా అత్యంత పారదర్శకంగా ఎంపిక చేశారని వివరించారు.

**- పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరత పెద్ద సవాల్**

పశ్చిమ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ, పట్టణ ప్రాంతం కావడంతో స్థలాల కొరత పెద్ద సవాలుగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, నగరంలో తగిన స్థలాలను గుర్తించి త్వరలోనే మూడో దశ రెండు పడకల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఇళ్ల పేరుతో డబ్బులు ఆశించే దళారులపై, ఇళ్లను విక్రయించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**- లబ్ధిదారుల ఇళ్లలో పండుగ వాతావరణం**

ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు సొంత గూడు లభించడం జీవితంలో మరిచిపోలేని రోజు అని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సభా ప్రాంగణంలో లబ్ధిదారుల కుటుంబాలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్ రవి రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ రవి, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు, శాశ్వత సభ్యులు అందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రెడ్ క్రాస్ సేవల్లో విశేష కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. రెడ్ క్రాస్ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్ కుమార్, ఫార్మసిస్టులు శీతల్, ఉపేందర్, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌కు చెందిన శిరీషలు జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్ రవి, చైర్మన్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, శాశ్వత సభ్యులు బొల్లం శివ, మధు, జి రవి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నాడు సుష్మా గర్జన.. నేడు మోదీ పాలనతోనే 'సంగ్రామ' కల నిజం

**బీజేపీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




నర్సంపేట, అక్షర దర్బార్ (జూన్ 2): భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో బీజేపీ పాత్ర చారిత్రాత్మకమన్నారు. ఆనాడు పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ బిల్లుకు దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ పూర్తిస్థాయి మద్దతు ప్రకటించి గర్జించిన విషయాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలోనే తెలంగాణ ప్రక్రియకు బీజం పడిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాథ్ – సబ్ కా వికాస్' నినాదంతోనే నిజమైన బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి నరసింహారాములు, రేసు శ్రీనివాస్, కట్ల రాంచందర్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్, గడ్డం ఆంజనేయులు పాల్గొన్నారు.




# వ్యర్థాల దహనంతో.. నేల తల్లికి గర్భశోకం


- పంట కొయ్యలను కాల్చవద్దు
- నడికూడ వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్

అక్షరదర్బార్, నడికూడ (జూన్ 2): నడికూడ మండలంలోని నార్లాపూర్, రాయపర్తి, ధర్మారం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ మాట్లాడుతూ.. పొలాల్లో వరి కొయ్యలు, పంట వ్యర్థాలను తగులబెట్టడం వల్ల నేల సారవంతం తగ్గడంతో పాటు సేంద్రియ కార్బన్, పోషకాలు, ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు పూర్తిగా నశిస్తాయని వివరించారు. దీనివల్ల నేల ఉత్పాదకత క్షీణించడమే కాకుండా వాయు కాలుష్యం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు పెరిగి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. రైతులు పంట అవశేషాలను తగులబెట్టకుండా మల్చింగ్, కంపోస్టింగ్, రోటవేటర్‌తో మట్టిలో కలియదున్నడం, హ్యాపీ సీడర్, బయో–డీకంపోజర్ వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, స్థానిక రైతులు, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# చల్లా వర్సెస్ పోచంపల్లి

- ఆవిర్భావ వేడుకల్లో 'గులాబీ' కుంపటి
- మున్సిపల్ చైర్మన్ పోటీదారుల గైర్హాజరు
- పరకాల బీఆర్ఎస్‌లో రగులుతున్న వర్గపోరు





అక్షరదర్బార్, పరకాల (జూన్ 2): పరకాల బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కొందరు కీలక నేతలు ముఖం చాటేయడం ఈ వర్గపోరుకు బలమైన సంకేతంగా భావిస్తున్నారు. పార్టీ అధికారిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులు మాత్రమే పాల్గొనగా, మున్సిపల్ చైర్మన్ పదవికి గతంలో పోటీపడిన కొక్కిరాల రాకేష్‌రావుతో పాటు మరి కొందరు ముఖ్య నేతలు దూరంగా ఉండటం చర్చకు దారితీసింది. రాకేష్‌రావు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి తీవ్ర సన్నిహితంగా ఉంటున్నారనే ప్రచారం నేపథ్యంలో పార్టీలో 'చల్లా', 'పోచంపల్లి' వర్గాలుగా విభజన స్పష్టమైందని స్థానికులు గుస గుస లాడుకుంటున్నారు. పట్టణ అధ్యక్షుడి నియామకం ఆలస్యం కావడం, గత ఎన్నికల నాటి అంతర్గత విభేదాల ప్రభావమే దీనికి కారణమని విశ్లేషిస్తున్నారు.

# చిట్యాల మండల వ్యాప్తంగా మిన్నంటిన 'ఆవిర్భావ' సంబరాలు

**కార్యాలయాల్లో రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా.. అమరులకు ఘన నివాళి**




అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 2): స్వరాష్ట్రం సిద్ధించి విజయవంతంగా సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిట్యాల మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాల పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, చిట్యాల పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, చిట్యాల గ్రామపంచాయతీలో సర్పంచ్ తౌటం లక్ష్మి ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్ జెండాలను ఆవిష్కరించారు. విద్యాసంస్థల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

# గడువులోగా 'ఇంటిగ్రేటెడ్ స్కూల్' పూర్తి కావాలి

**రాజుపేటలో నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**

అక్షరదర్బార్, పరకాల (జూన్ 2): పరకాల పట్టణంలోని రాజుపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించిన ఆయన, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా స్థానిక పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఆధునిక సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పరకాలను భవిష్యత్‌లో ఒక అద్భుతమైన విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా తామే నిర్వహిస్తామని రేవూరి స్పష్టం చేశారు.



# చావు నోట్లో తలపెట్టి.. సమైక్య లంకెను తెంచిన ధీరుడు కేసీఆర్

**మల్లంపల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్**

అక్షర దర్బార్, ములుగు (జూన్ 2): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో తెలంగాణ ఎదుర్కొన్న వివక్షను, ఉద్యమ నాటి కఠిన పరిస్థితులను గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చావు నోట్లో తలపెట్టి ఆమరణ నిరాహార దీక్షకు దిగడం వల్లే కేంద్రం దిగొచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని, ఆ చారిత్రక తెగింపును ప్రతి కార్యకర్త స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు చీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, యూత్ నాయకులు మొర్రి రాజు, చోతు, సీనియర్ నాయకులు మనోహర్స్వామి, మంద కొమ్మాలు, నారాయణ, రమేష్, సతీష్ పాల్గొన్నారు.



# తీర్మానం లేదు.. అనుమతి లేదు

- పంచాయతీ భవనంలో 'ప్రైవేట్' లైబ్రరీ
- నిబంధనల ఉల్లంఘనపై నడికూడ ఎంపీడీవోకు గ్రామస్తుల ఫిర్యాదు

అక్షరదర్బార్, నడికూడ (జూన్ 2): నడికూడ మండలం వరికోల్ గ్రామంలోని ప్రభుత్వ గ్రామ పంచాయతీ భవనంలో సంబంధిత ఉన్నతాధికారుల అనుమతులు, కనీసం పంచాయతీ పాలకవర్గ తీర్మానం లేకుండానే కొందరు ప్రైవేట్ వ్యక్తులు గ్రంథాలయాన్ని ప్రారంభించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. 'పోచంపల్లి ఫౌండేషన్' పేరుతో ప్రభుత్వ భవనాన్ని సొంత ఆస్తిలా వాడుకుంటూ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను వినియోగించాలంటే కచ్చితమైన నిబంధనలు ఉంటాయని, వాటన్నింటినీ పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా ఎలా తెరుస్తారని ఆరోపించారు. ఈ విషయమై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కి రాతపూర్వక ఫిర్యాదు సమర్పించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# రేపటి నుంచి గ్రామ సభలు

- గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కలెక్టర్లతో వీసీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- క్లస్టర్ల వారీగా సభల నిర్వహణకు సర్వం సిద్ధం
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్




అక్షరదర్బార్, హనుమకొండ: గ్రామ సభల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయడంపై హైదరాబాద్ నుంచి డీజీపీ సీవీ ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య తదితరులతో కలిసి ఆయన కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
హనుమకొండ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ ఎన్ రవి ఇతర అధికారులతో కలిసి ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో సభలు నిర్వహించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎస్ఐఆర్ కార్యక్రమ వివరాలు, కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వంపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని అధికారులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి.

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ కార్యదర్శి కె సురేంద్ర మోహన్ తెలిపారు. అందువల్ల రైతులు వరి సాగును తగ్గించి, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు కందులు, జొన్నలు, ఉలవలు, మొక్కజొన్న, శనగలు, మినుములు, పెసర్లు, ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. దీంతో పాటు ఎరువుల కొరత రాకుండా చూడాలని, నానో యూరియా వినియోగాన్ని పెంచాలని, నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.

**- శాంతిభద్రతలు - వర్షా కాల ముందస్తు చర్యలు**

డీజీపీ సీవు ఆనంద్ మాట్లాడుతూ గ్రామసభల్లో మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు భద్రతపై పోలీసు శాఖ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. తక్కువ వర్షాలు పడినా, అవి భారీగా కురిసి వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున విపత్తు నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగుకాల్వల శుభ్రత, తాగునీటి పరిరక్షణ, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రణాళికలపై గ్రామసభల్లో వివరించాలని సూచించారు.

**పక్కా ప్రణాళిక.. కలెక్టర్**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను క్లస్టర్లుగా విభజించి ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభల్లో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంట మార్పిడి, విత్తనాల ఎంపిక, వన మహోత్సవం (మొక్కల పెంపకం)పై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. యాంటీ డ్రగ్స్, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. వర్షాకాలంలో నగర, గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా నాళాల్లో చెత్తను తొలగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశం ముగిసిన అనంతరం "పంట అవశేషాలను కాల్చొద్దు.. పర్యావరణానికి ముప్పు" అంటూ ముద్రించిన అవగాహన గోడప్రతులను (పోస్టర్లను) జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అదనపు కలెక్టర్ ఎన్ రవి, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఆవిర్భావ వేడుకలు


- భూపతి కృష్ణమూర్తి విగ్రహ ఏర్పాటుకు అనుమతిస్తే పూర్తి బాధ్యత ఛాంబర్‌దే
- అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి



అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఉదయం ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, ఛాంబర్ పూర్వ కార్యదర్శి కీ.శే. భూపతి కృష్ణమూర్తి చిత్రపటాలకు పుష్పమాలలు సమర్పించి, వారి పోరాట స్ఫూర్తిని స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తొలితరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి, తన యావదాస్తిని కోల్పోయిన త్యాగధనుడు భూపతి కృష్ణమూర్తి అని కొనియాడారు. "తెలంగాణ సాధించిన తర్వాతే కన్నుమూస్తా" అని చెప్పి, రాష్ట్రం సిద్ధించిన తర్వాతే అమరుడైన ఆయన త్యాగాలను స్మరిస్తూ పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. భూపతి కృష్ణమూర్తి స్మారక విగ్రహ ఏర్పాటుకు గత ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. స్థానికంగా ఉండే ఏదైనా కూడలి (జంక్షన్) ప్రాంగణంలో విగ్రహ స్థాపనకు ప్రభుత్వం అనుమతిస్తే, దానికి అయ్యే పూర్తి ఖర్చు, బాధ్యతను వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వహిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**వరంగల్ అభివృద్ధిని పాలకులు విస్మరించారు**

ప్రత్యేక తెలంగాణ సాధనలో వరంగల్ ఛాంబర్ వ్యాపారస్థులు, గుమస్తాలు, దడువాయి, ఎడ్లబండ్ల కార్మికులు, హమాలి కార్మిక సోదరులందరూ ప్రాణప్రదంగా ఉద్యమించారని, కాకతీయుల వీర గడ్డ నుంచే ఆత్మగౌరవ పోరాటం రగిలిందని రవీందర్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను రాష్ట్రంలోనే రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని గతంలో నాయకులు ఎన్నో వాగ్దానాలు చేసి, తర్వాతి కాలంలో విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన, రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో ప్రగతి జరగలేదన్నారు. ఇకనైనా పాలకుల తీరు మారాలని, వరంగల్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ వేడుకల్లో మాజీ అధ్యక్షులు తుమికి రమేశ్ బాబు, కటకం పెంటయ్య, ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, ఛాంబర్ కార్యవర్గ సభ్యులు, అన్ని సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, వర్తక, వ్యాపార రంగాల ప్రముఖులు, కార్మికులు పాల్గొన్నారు.



# బడి పిల్లలకు 'బ్లూటూత్ స్పీకర్' బహుకరణ

- దాతృత్వాన్ని చాటుకున్న తిరుమలాపూర్ పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు రవీందర్

అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 2): చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ బడి పూర్వ విద్యార్థి, ప్రస్తుత గణిత ఉపాధ్యాయుడు ఉప్పుల రవీందర్ రూ. 8,000 విలువగల మొబైల్ బ్లూటూత్ స్పీకర్‌ను బహుకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలలో భాగంగా.. తన దివంగత తండ్రి ఉప్పుల లింగమూర్తి జ్ఞాపకార్థం దీనిని అందజేశారు. పాఠశాల విద్యార్థుల డిజిటల్ చదువులకు, సర్వతోముఖాభివృద్ధికి ఉపకరించే విధంగా ఈ స్పీకర్‌ను రవీందర్ తల్లి ఉప్పుల ప్రమీల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగేకారి నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నె సురేష్, ఉపసర్పంచ్ నల్ల అశోక్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, జానపద గేయ రచయిత దాసారపు నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 3'తోనే తెలంగాణ సాకారం

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దళిత సంఘాల నేతలు

అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 2): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన 'ఆర్టికల్ 3' ప్రత్యేక నిబంధన ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న రాష్ట్రాలు ఏర్పడితేనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ నాడే ముందుచూపుతో 3వ ఆర్టికల్‌ను రూపొందించారని, దాని బలంతోనే ఇన్నేళ్ల ప్రజా ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల 12వ వార్డు సభ్యుడు శనిగరపు మొగిలి, సంఘం మండల మాజీ అధ్యక్షుడు సరిగోమ్ముల రాజేందర్, ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, నాయకులు గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్ పాల్గొన్నారు.



# చకృతండాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

అక్షర దర్బార్, గూడూరు : మండలంలోని చకృతండా గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బానోతు లింబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 6వ వార్డు సభ్యురాలు లకావతు శారద మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి సాధించిన తెలంగాణను కాంగ్రెస్ సర్కార్ ఆగమాగం చేస్తోందన్నారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం దొంగల పాలవుతోందన్నారు. రెండు లక్షల ఉద్యగాలిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులను, ఇటు ఉద్యమకారులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యమకారులను 200 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లకావతు రాంచందర్ నాయక్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, నాయకులు భగ్నా, వీరన్న, రామచంద్రు, భూపాల్, అలాగే గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





అమరధామంలో జండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

# అమరవీరుల ఆకాంక్షల సాకారమే లక్ష్యంగా 'ప్రజా ప్రభుత్వం'

**క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

అక్షరదర్బార్, పరకాల (జూన్ 2): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు అమరదామం నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి జాతీయ గీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజల ఆకాంక్షలకు, వారి ఆత్మగౌరవానికి అనుగుణంగానే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

# ఇక ఇసుక రవాణాకు కొత్త రూల్స్..

- లారీలు, డంపులు నిషిద్ధం..
- అతిక్రమిస్తే వాహనాలు సీజ్:
- ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరిక

అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 2): చిట్యాల మండల పరిధిలోని ఇసుక క్వారీల నుండి ఇసుక రవాణా చేసే వాహనదారులకు జిల్లా యంత్రాంగం సరికొత్త నిబంధనలను విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ వసంత్ రావు, ఎంపీడీఓ జయశ్రీ, ఏఎంవిఐ తహిమ సుల్తానా, ఎస్సై పోచంపల్లి సతీష్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి కొత్త నియమావళి మరియు ధరలను ప్రకటించారు.

**ఖరారైన అధికారిక ధరలు..**

గోరీకొత్తపల్లి మండలానికి రూ. 4,000, రేగొండ, భూపాలపల్లి, ఘనపూర్ మండలాలకు రూ. 3,500, చిట్యాల మండలానికి రూ. 2,200, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధికి రూ. 2,000 చొప్పున ధరలు ఖరారు చేశారు. ఇసుక ధరలను నిర్ణయించిన రేట్ల కంటే ఎవరైనా అదనంగా వసూలు చేసినా, పత్రాలు లేకుండా అక్రమంగా తరలించినా వాహనాలను సీజ్ చేసి కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఎవరైనా ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

**కొత్త నిబంధనలు ఇవే..**

పాత 'ఇందిరమ్మ కూపన్లు' రద్దు చేయబడ్డాయి. ఇకపై రవాణా కోసం నేరుగా తహసీల్దార్ కార్యాలయం నుండి అనుమతి పత్రం పొందాలి. ట్రాక్టర్ యజమానులు ఆఫీసులో ఇంజన్ నంబరు, ట్రాలీ నంబరు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
కేవలం భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో, ఉదయం 6:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే రవాణాకు అనుమతి ఉంటుంది. ప్రభుత్వ సెలవు రోజుల్లో రవాణా పూర్తిగా నిషేధం. ఇసుకను ఎక్కడా డంప్ చేయరాదు, లారీలలో ఇసుక తరలింపును నిషేధించారు.

# వైభవంగా అవతరణ వేడుకలు

- తెలంగాణ అమరవీరులకు నివాళులు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ప్రభుత్వ విప్ లు
- ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేత
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





అక్షరదర్బార్, హనుమకొండ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఆరు జిల్లాల్లో మంత్రులు, ప్రభుత్వ విప్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు మంత్రులు, విప్ లు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన హన్మకొండ జిల్లా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర, సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరిస్తూ ఆయన ప్రసంగించారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, అదనపు కలెక్టర్ ఎన్ రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఖిలావరంగల్ లోని ఖుష్ మహల్ ప్రాంగణంలో వరంగల్ జిల్లా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్, గ్రంథాలయ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్డీఓ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అమరవీరులకు నివాళులర్పించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఎస్పీ శబరీష్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్థానిక మున్సిపాలిటీ చైర్ పర్సన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ శాఖలు కూడా తమ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు నిర్వహించాయి.